శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఓటరు మహాశయులకు ముఖ్య విజ్ఞప్తి!

సైకిల్ గుర్తుకు ఓటు వేయండి

అభివృద్ధికి చోటివ్వండి..

సైకిల్ గుర్తుకే ఓటేయండి

సమర్థుడికి అధికారం
అభివృద్ధికి శ్రీకారం

సైకిల్ గుర్తుకే
మన ఓటు





కూన రవికుమార్ – ఆమదాలవలస
బెందాళం అశోక్ – ఇచ్ఛాపురం
బగ్గు రమణమూర్తి – నరసన్నపేట
శ్రీమతి గౌతు శిరీష – పలాస
గొండు శంకర్ – శ్రీకాకుళం
మామిడి గోవిందరావు – పాతపట్నం

కింజరాపు అచ్చెన్నాయుడు
టెక్కలి

గత 10సం॥లుగా నా వెన్నంటే ఉంటూ ఆదరించిన శ్రీకాకుళం పార్లమెంట్ పరిధి ప్రజానీకానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు... ఇదే స్ఫూర్తితో **తే॥13-05-2024** జరగబోవు ఎన్నికల్లో నన్ను (కింజరాపు రామ్మోహన్‌నాయుడు), పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి మరియు ఎమ్మెల్యే అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటుముద్రను సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించి శ్రీకాకుళం జిల్లాను తెలుగుదేశం పార్టీ కంచుకోట అని మరోసారి నిరూపిద్దాం...

మీ బిడ్డగా వస్తున్నా...
మరోసారి ఆశీర్వదించండి

సీరియల్ నెం:
మన గుర్తు సైకిల్ గుర్తు నమూనా బ్యాలెట్ (ఈవీఎం)లో **1** పై నొక్కి
మన **రామన్న** ని గెలిపిద్దాం

శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి
కింజరాపు రామ్మోహన్ నాయుడు
ఈ.వి.యం. బ్యాలెట్ నమూనా
Ready ● Ballot Unit

1	కింజరాపు రామ్మోహన్ నాయుడు			←
2				←
3				←
4				←
5				←
6				←
7				←
8				←
9				←



పోలింగ్ తేది:
13-05-2024
ఉ॥7గం॥నుండి
సా॥6గం॥లవరకు

కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ (MP)
తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి

వైసీపీ అభ్యర్థుల్లో గుబులు

● డబ్బుల కోసం చోటా నాయకులను నిలదీస్తున్న ఓటర్లు

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

జిల్లాలో మూడు ప్రధాన పార్టీలు ఎన్నికల బరిలో ఉన్నా వైసీపీ, టీడీపీ అభ్యర్థుల మధ్యనే గట్టి పోటీ నెలకొంది. నామినేషన్ రోజు నుంచి ప్రచారం ముగిసే వరకూ అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థులు నిద్రలేని రాత్రులు గడిపారు. ఆదివారం విశ్రాంతి తీసుకుందామన్నా ఓటర్లు చేజారి పోతారన్న భయంతో సొంత నిఘాతో పర్యవేక్షిస్తున్నారు. వైసీపీ అభ్యర్థులు ఓటర్లకు రూ.500 చొప్పున పంపిణీ చేసినట్లు సమాచారం. శనివారానికే పంపకాలు పూర్తయినట్లు తెలిసింది. ఈ మొత్తం తక్కువగా ఉందని కొంత మంది ఓటర్లు ఆ డబ్బును తిరస్కరించినట్లు తెలిసింది. ఇంతకు మించి ఇవ్వం.. ఎంతివ్వాలో మీరు డిసైడ్ చేస్తే ఎలా అని వైసీపీ నేతలు రుసరుసలాడుతున్నారు. మద్యం సీసాలను గుట్టుచప్పుడుగా మందుబాబులకు అందజేశారు. ఇటీవల రాజీనామా చేసిన వలంటీర్లతో డబ్బులను పంచుతున్నారు.

వైసీపీ శ్రేణుల్లో నైరాశ్యం..

ఎన్డీఏ కూటమికి సర్వేలు అనుకూలంగా ఉండడంతో ఆ అభ్యర్థుల్లో ధీమా కనిపిస్తోంది. కొద్ది రోజుల కిందట వరకు రెండు నియోజకవర్గాల్లో టీడీపీ పరిస్థితి గందరగోళంగా ఉన్నా పోలింగ్ నాటికి అక్కడ మార్పు వచ్చింది. ఏ ఒక్క గ్రామం లోనూ కొత్త అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం, అధికార పార్టీ అరాచకాలతో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చేందుకు ఈ ఎన్నికల్లో సిద్ధం కావడంతో వైసీపీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది.



పలాస రూరల్: కాశీబుగ్గలోని మూడురోడ్ల జంక్షన్ వద్ద బస్సుల కోసం వేచి ఉన్న వలస ఓటర్లు

ఓటేయడానికి వచ్చేశాం

● గ్రామాలకు చేరుకున్న వలస ఓటర్లు

పలాస/పలాసరూరల్/మెళియాపుట్టి: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు వలస ఓటర్లంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల్లో ఉన్న కార్మికులు, ఉద్యోగులు సొంత గూటికి వచ్చారు. ఆదివారం ఉదయం పలాస రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సందడి నెలకొంది. కాండ్ల, గుజరాత్, అస్సాం, హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న జిల్లా వాసులు తమ స్వగ్రామాలకు రావడంతో సందడి నెలకొంది. మొత్తం 27వేల మందికి పైగా వలస ఓటర్లు ఉన్నట్లు అంచనా. వారిని రప్పించడానికి కొందరు నాయకులు బస్సులు సైతం పంపించారు. తమ పార్టీకే ఓటు వేయాలని వారితో ఒట్టు సైతం వేయించుకున్నట్లు తెలుస్తోంది.

రండి.. ఓటేద్దాం

ఎన్నికల సమయం వచ్చేసింది. మన భవిష్యత్తును నిర్ణయించుకునే సమయం ఆసన్నమైంది. రేపు మన పాలకులు... పాలనులా ఉండాలో నిర్ణయం తీసుకోవలసింది ఈ రోజే. ఈ రోజు సమయాన్ని ... అవకాశాన్ని వినియోగించుకోకుంటే... రేపు మన కళ్ల ముందు ఏం జరుగుతున్నా... నిస్సహాయంగా నిలుచోవలసి వస్తుంది. అందుకే ఓటుతో మన భవిష్యత్తును లిఖించుకుందాం.

నరసన్నపేట/అరసవల్లి/హరిపురం, మే 12

- అది మన హక్కు
- నిజాయితీ గల నేతలను ఎన్నుకుందాం
- వ్యవస్థల మార్పునకు పునాది వేద్దాం
- మన భవిష్యత్తు రాతను మార్చుకుందాం
- లేదంటే ప్రశ్నించే హక్కును కోల్పోతాం

ఈ ఎన్నికల్లో మీ ఓటు హక్కును వినియోగించుకోండి. ఓటు విలువను గుర్తించండి. సాధారణంగా చాలామంది తమ ఓటు లెక్కలోకి రాదులే అనుకుంటారు. మరికొందరు తాను ఒక్కడినే ఓటు వేయకపోతే ఏమవుతుందిలే అని చెప్పి పోలింగ్ రోజు కుటుంబం, స్నేహితులతో కాలక్షేపం చేస్తుంటారు. మరి కొంతమంది సరైన అభ్యర్థి లేకపోవడంతో ఓటు వేయలేదని చెబుతుంటారు. ఒక నియోజవర్గంలో సరాసరి 54 శాతం మంది మాత్రమే ఓటు వేస్తున్నట్లు గణంకాలు చెబుతున్నాయి. ఇందులో గెలిచే పార్టీకి 16 నుంచి 20 శాతం ఓట్లు మాత్రమే పడుతున్నాయి. ఆ పార్టీ ఆధిక్యత 5 శాతం కంటే తక్కువే ఉంటోంది. దీనివల్ల విజయం సాధించిన అభ్యర్థికి ఓటర్లపై చులకక భావం ఏర్పడుతుంది. ఈ విధానంలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకుని.. ఓటింగ్ శాతాన్ని పెంచాలి.

స్వీప్‌తో అవగాహన..

ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో పనిచేస్తున్న సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) విశేషంగా కృషి చేస్తోంది. ఓటు హక్కు నమోదు నుంచి మార్పు, చేర్పులు, సవరణలు ఇతర సమస్యలపై క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల కోసం ఈసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

అశ్రద్ధ వద్దు..

ఓటు హక్కు వినియోగంపై అశ్రద్ధ చేయవద్దు. పోలింగ్ బూత్‌కు వెళ్లి ముందు వరుసలో నిల్చుని హక్కును వినియోగించుకోవాలి. పోలింగ్ శాతం గణనీయంగా పెరగడానికి ఉదయం 7 గంటల నుంచే ఓటు వేసేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేయవచ్చు. అంటే 11 గంటల సమయం ఉంటుంది. అయినా చాలామంది ఓటేసేందుకు ముందుకు రారు. ఎన్ని పనులు ఉన్నా ఓటు వేసేందుకు సమయం కేటాయించాలి. రాజ్యాంగం కల్పించిన హక్కుపై అశ్రద్ధ చేయవద్దు.

వీటిని గుర్తుంచుకోండి..

సెల్‌ఫోన్లు సహా ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించరు.

● వరుసలో నిలబడి మీ గుర్తింపు కార్డును, ఓటర్ చీటీని సిద్ధంగా ఉంచుకోండి.

● ఓటరు చీటీ, ఐడీ కార్డుతో పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించాక, మొదట పోలింగ్ అధికారి-1 వద్దకు వెళ్లాలి. ఓటరు వివరాలను ఆ అధికారి తన వద్ద ఉన్న ఓటర్ల లిస్టులో పరిశీలిస్తారు. ఓటరు పేరు, జాబితాలో వరుస సంఖ్యను బిగ్గరగా చదువుతారు. ఆ కేంద్రంలో పార్టీల వారీగా ఉన్న పోలింగ్ ఏజెంట్లు ఆ ఓటరు పేరు, నంబరును తమ వద్ద ఉన్న ఓటరు లిస్టులో సరిచూసుకుంటారు.

● అనంతరం పోలింగ్ అధికారి-2 వద్దకు ఓటరు వెళ్లాలి. అతని వద్ద ఉన్న స్లిప్పులోని వివరాలను ఆ అధికారి తన వద్ద ఉన్న రిజిస్టరులో సరిచూసుకుని, సంతకం తీసుకుంటారు. ఒకవేళ ఓటరు నిరక్షరాస్యులైతే వేలిముద్ర తీసుకుంటారు. ఎడమచేతి చూపుడు వేలిపై సిరా గుర్తు పెడతారు.

● అక్కడి నుంచి ఓటరు పోలింగ్ అధికారి-3 వద్దకు వెళ్లాలి. ఆ అధికారి ఓటరు వద్ద ఉన్న చీటీని పరిశీలిస్తారు. తన వద్ద ఉన్న కంట్రోల్ యూనిట్‌లో మీట నొక్కి ఓటును విడుదల చేస్తారు.

● తరువాత ఈవీఎం యూనిట్ వద్దకు వెళ్లాలి. ఈ యూనిట్ పైభాగంలో ఆకుపచ్చని ఎల్ఈడీ బల్బు వెలుగుతూ ఉంటుంది. ఈవీఎంపై అభ్యర్థి పేరు పక్కనే ఉన్న మీటను నొక్కాల్సి ఉంటుంది. మీటను నొక్కగానే, దానీ పక్కనే ఉన్న బాణం గుర్తులో రెడ్ కలర్ లైటు వెలుగుతుంది. బీప్ అనే శబ్దం వస్తుంది. బ్యాలెట్ యూనిట్‌పై ఉన్న గ్రీన్ కలర్ లైటు ఆరిపోతుంది. సమీపంలో ఉన్న వీవీప్యాట్ యంత్రంలో ఒక స్లిప్ కనిపిస్తుంది.

● పైన చూపించిన విధంగా ఎంపిక చేసుకున్న అభ్యర్థి క్రమసంఖ్య, పేరు, గుర్తుకు ఎదురుగా ఉన్న ప్రింటర్ ఒక బ్యాలెట్ స్లిప్‌ను వీవీ ప్యాట్ ముద్రిస్తుంది. యంత్రానికి చెందిన అద్దంలో నుంచి ప్రింట్ చూడండి. ఏడు సెకన్ల పాటు ఉంటుంది. దాన్ని పరిశీలించి, తాను వేసిన ఓటు సరిగ్గా పడిందా, లేదా అన్నది ఓటరు నిర్ధారించుకోవచ్చు.

కావలసిన గుర్తింపు పత్రాలు

పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఫొటో ఉన్న సర్వీస్ గుర్తింపు కార్డు (కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ రంగ సంస్థ జారీ చేసినవి), ఫొటో ఉన్న బ్యాంకు లేదా తపాలా ఖాతా పాస్‌బుక్‌లు, ఎన్‌పీఆర్ కింద ఆర్‌జీఐ ఇచ్చిన స్మార్ట్‌కార్డు, ఎంఎన్ఆర్ఈజీఏ జాబ్‌కార్డు, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆరోగ్య బీమా కార్డు, ఫొటో ఉన్న పింఛను పత్రం, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు జారీ చేసిన గుర్తింపు కార్డు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు

● ర్యాంపు, చక్రాల బండి, చూపులేని ఓటర్ల కోసం వలంటీర్ల సహాయానికి అనుమతి.

● ఓటు వేయడంలో అసామర్థ్యాల వ్యక్తులకు, వయో వృద్ధులకు ప్రాధాన్యం.

● ఈవీఎంలపై బ్రెయిలీ లిపి సదుపాయం.

● పురుషులు, మహిళలకు ప్రత్యేక క్యూలైన్లు.

● ఒక పురుష ఓటరు, ఇద్దరు మహిళా ఓటర్లకు పోలింగ్ స్టేషన్‌లోకి ప్రవేశం.

● గుర్తించిన ప్రదేశాల్లో మహిళలకు మాత్రమే పోలింగ్ కేంద్రం.

● ఓటర్లకు ఫొటో ఓటరు స్లిప్పులు

● పోలింగ్ కేంద్రంలో తాగునీరు, అత్యవసర చికిత్స సదుపాయం, మరుగుదొడ్లు.

● అసామర్థ్యాలున్న వ్యక్తులకు ఉచిత రవాణా.

పోలింగ్ ఏజెంట్లే కీలకం..

సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్లదే కీలకమైన పాత్ర. పోలింగ్ బూత్‌లో ఉన్న ఏజెంట్లందరూ ఒక్కటైపోతే దొంగ ఓటర్లు సులువుగా ఓటు వేసుకునే అవకాశం ఉంటుంది. అందుకే పార్టీ నాయకులు ఏజెంట్ల ఎంపిక విషయంలో చాలా అప్రమత్తంగా ఉంటారు. పార్టీకి విధేయులుగా ఉన్న వారినే నియమిస్తారు. దొంగ ఓట్లు వేసే వారిని అడ్డుకోవడం.. ఒకవేళ దొంగ ఓటు వేయడానికి ఎవరైనా వస్తే వారిని గుర్తించి పోలింగ్ అధికారులకు తెలియజేయడం వంటివి చేస్తుంటారు. ఓటర్లను పోలింగ్ ఏజెంట్లు గుర్తించిన తరువాతే ఓటు వేసేందుకు పోలింగ్ సిబ్బంది అనుమతిస్తారు. వాస్తవంగా ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ అభ్యర్థుల తరఫున ఏజెంట్లను నియమించుకునేందుకు ఎన్నికల సంఘం అనుమతిస్తుంది. ఇందుకు ముందుస్తుగా ఫొటో గుర్తింపు కార్డు ఇస్తారు. గతంలో ఎన్నికల అధికారుల ఫొటోలు లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేసేది. ఒకరి తరుపున మరొకరు ఏజెంట్లుగా వ్యవహరించే అవకాశం ఉన్నందున ఎన్నికల అధికారులు గుర్తింపు కార్డులు ఇస్తున్నారు.

ఇవీ నిబంధనలు...

● పోలింగ్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తి ఆ పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరై ఉండాలి. ● ఓటు వేయడానికివచ్చే వారిని గుర్తించేందుకు మాత్రమే ఏజెంట్లను నియమిస్తారు. అంతేకానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండవు. ● ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ప్రచారాలు చేయరాదు. ● ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక అభ్యర్థికి ఇద్దరు చొప్పున ఏజెంట్లను నియమించుకునే వీలుంది. ● ఇద్దరు ఏజెంట్లు ఒకేసారి ఉండేందుకు అనుమతించరు. ● పార్లమెంట్‌కు ఇద్దరు.. అసెంబ్లీకి ఇద్దరు చొప్పున బరిలో ఉన్న అభ్యర్థులు నియమించుకోవచ్చును. ● ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాలను చూడాల్సి ఉంటుంది.



టెక్కలి: స్ట్రాంగ్‌రూంలో ఈవీఎంలను సరిచూసుకుంటున్న ఆర్వో నూరుల్ కమర్



టెక్కలి: ఎన్నికల సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది

పోలింగ్ కేంద్రానికి ఎలా వెళ్లాలో తెలియడం లేదా?

● నా ఓటు యాప్‌ను వినియోగించుకోండి

● కళ్ల ముందుకు ఎన్నికల సమగ్ర సమాచారం

(నరసన్నపేట)

ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ఓటర్ల సౌకర్యార్థం నా ఓటు అనే ఆధునాతన యాప్‌ను ఎన్నికల సంఘం తీసుకువచ్చింది. ఎన్నికల సమగ్ర సమాచా రాన్ని తెలుసుకునే విధంగా ఈ యాప్‌ను రూపొందించింది. దీనికోసం చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే సరిపోతుంది. సోమవారం జరిగే పోలింగ్‌లో ఓటు హక్కును సులువుగా వినియోగించుకునేందుకు ఈ యాప్ దోహదపడుతుంది. ఇందులో వివిధ అంశాలు పొందుపర్చారు. స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని సేవలు పొందవచ్చు. ఓటర్లకు సంబంధించిన సమగ్ర సమాచారం ఈ యాప్‌లో ఉంది. ఓటరు అన్వేషణ ద్వారా వివరాలను తెలుసుకోవచ్చు. పేరు, తండ్రిపేరు, వయస్సు, లింగం, జిల్లా, నియోజవర్గం నమోదుచేస్తే అన్ని వివరాలు తెరపై కనపిస్తాయి. ఎలక్ట్రానిక్ ఫొటో ఐడెంటీ కార్డు (ఎపీక్‌సంఖ్య)తో సహా కేంద్రాల వివరాలు వస్తాయి. ఒక వేళ ఇవ్వన్నీకాకుండా ఎపిక్ సంఖ్య నమోదుచేసినా ఓటరు వివరాలు పూర్తిగా తెలుస్తాయి.

దివ్యాంగుల కోసం..

దివ్యాంగుల కోసం నా ఓటు యాప్‌లో పికప్ సర్వీసు యాప్ ఉంటుంది. వారు తమ ఎపిక్ సంఖ్యను నమోదు చేస్తే బీఎల్‌వోకు పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలనే సమాచారం వెళ్తుంది. దివ్యాంగుల ఫోన్‌నెంబర్లు అనుసంధానమై ఉండాలి. అలా లేకపోయినా సంబంధిత బీఎల్‌వోకు ఫోన్ చేస్తే వారిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్తారు. ప్రభుత్వం పంపిణీ చేసే ప్రతీ ఓటరుకు స్లిప్‌పై సంబంధిత బీఎల్‌వో నెంబరు ఉంటుంది. క్యూఆర్ కోడ్ స్కాన్‌చేసినా లోకేషన్ వస్తుంది.

అభ్యర్థుల వివరాలు కూడా..

నియోజకవర్గంలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల సమాచారంతో పాటు వారి పార్టీ పేరు నా ఓటు యాప్‌లో కనిపించనున్నాయి. ఇందులో జిల్లా ఎన్నికల అధికారి ఆయా నియోజవర్గాల రిటర్నింగ్ అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లతో పాటు ఈ మెయిల్ వివరాలను సైతం పొందుపరుస్తారు.

పోలింగ్ మార్గం సైతం..

నా ఓటు యాప్‌లో పోలింగ్ కేంద్రానికి ఎలా చేరుకోవాలా తెలిపే ఆప్షన్ సైతం ఉంది. ఇందులో ఓటర్లు తాము ఉన్న ప్రాంతం నుంచి నిర్దేశిత పోలింగ్ కేంద్రానికి చేరుకోవడానికి రూట్ మ్యాప్ ఉంటుంది. దీనికోసం జీపీఎస్ ఆప్షన్ ఉన్న ఫోన్‌ను వినియోగించాల్సి ఉంటుంది. యాప్‌లో పోలింగ్ స్టేషన్, సమీపంలో ఉండే బస్టాండ్ వివరాలు తెలుసుకోవచ్చు.

ఆదర్శ పోలింగ్ కేంద్రాలు

● జిల్లాలో 45 చోట్ల ఏర్పాటు



పువ్వులతో అలంకరించిన దివ్యాంగుల పోలింగ్ కేంద్రం



గులాబీ రంగుతో రూపొందించిన మహిళ పోలింగ్ కేంద్రం

కలెక్టరేట్: ఓటర్లను ఆకర్షించేందుకు జిల్లాలో 45 ఆదర్శ పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. దివ్యాంగులు, యువ, మహిళ (పింక్) పేరుతో వీటిని ముస్తాబు చేసి ప్రత్యేక మౌలిక సదుపాయాలు కల్పించారు. దివ్యాంగుల పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు, యువ పోలింగ్ కేంద్రంలో యువ ఉద్యోగులు, మహిళా పోలింగ్ కేంద్రంలో మహిళా ఉద్యోగులే విధులు నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ● ఎచ్చెర్లలో రెండు, పలాస, శ్రీకాకుళం నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున యువ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో విద్యార్థులు తయారు చేసిన గ్రీటింగ్స్, పెద్దలతో ఎలా ప్రవర్తించాలి, సామాజిక బాధ్యతలకు సంబంధించి నినాదాలు రూపొందించారు. వీరు ఓటు వేసే కేంద్రంలో పూర్తిగా రెడ్ కార్పెట్ పరిచి ఉంటుంది. ● మహిళా పోలింగ్ కేంద్రాలను పూర్తిగా గులాబీ రంగులో తీర్చిదిద్దారు. ఎటు చూసినా గులాబీ రంగు కనిపించేలా వాతావరణం ఉంటుంది. మహిళలకు సంబంధించిన కొటేషన్లు, ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, అక్షరా స్యత, వరకట్న వేధింపులు, రంగోలి వంటివి ప్రదర్శించారు. నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున జిల్లాలో ఎనిమిది ఏర్పాటు చేశారు. ● దివ్యాంగుల కేంద్రాల్లో బ్రెయిలీ బ్యాలెట్ పేపర్, ఆటోల ద్వారా కేంద్రానికి తీసుకువచ్చి మళ్లీ దింపే ఏర్పాట్లు చేశారు. సాక్షం యాప్ ద్వారా సమాచారం, అదనంగా వీల్‌ఛైర్ల సదుపాయం కల్పించారు. ఎచ్చెర్ల, పలాస నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేశారు. ● ఈ కేంద్రాలతో పాటు మరో 31 ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఒడిశా మద్యం.. ఆంధ్రా బిర్యానీ

● ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి వైసీపీ నాయకుల ఎర

మెళియాపుట్టి: ఎన్నికల పోలింగ్‌కు మరి కొద్ది గంటలు మాత్రమే మిగిలిఉంది. దీంతో ఓటర్లను ప్రసన్న చేసుకునేందుకు అభ్యర్థులు పాట్లు పడుతున్నారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లోని ఓటర్లకు వైసీపీ నాయకులు ఒడిశా మద్యం, ఆంధ్రా బిర్యానీ పంపిణీ చేసి ప్రసన్నం చేసుకోవడానికి తంటాలుపడుతున్నారు. పలు గ్రామాల్లో ఇంటింటికి డబ్బులు, మద్యం పంపిణీ పూర్తిచేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. పాతపట్నంలో అధికార పార్టీకి చెందిన నాయకులు ఓ హోటల్ బుక్‌చేసి టోకెన్ ఇచ్చిన వారికే మాత్రమే బిర్యానీ, భోజనాలు అందించాలని ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. సర్వేలు టీడీపీ కూటమికి అనుకూలంగా ఉండడంతో వైసీపీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లను తమ వైపునకు తిప్పుకోవడానికి నానా పాట్లుపడుతున్నారు.

కొంతమందికే పంపిణీ..

ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు కొంతమంది నాయకులను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా డబ్బులు పంపిణీ చేస్తున్నారు. తమ ప్రాంతంలో ఇంతమంది ఓటర్లు ఉన్నారు, ఇంతమొత్తం అవుతుందని చోటా నాయకులు అభ్యర్థులకు తెలియజేస్తున్నారు. వారి వద్ద సొమ్ము తీసుకొచ్చిన నాయకులు కొంత మంది ఓటర్లకే పంపిణీ చేసి మిగిలిన సొమ్ము తమ వద్ద ఉంచుకుంటున్నారు. పైకి మాత్రం అందరికీ పంపిణీ చేసిన ట్లు అభ్యర్థులకు లెక్కలు చెబుతున్నారు.

మీ కథ పోలింగ్ కేంద్రంలో తేలుస్తాం

వైసీపీ నాయకులు కొందరికే డబ్బులు పంచుతున్నారు. దీంతో మిగిలిన వారు దూషణలకు దిగుతున్నారు. ప్రాంతాల వారీగా ఓటర్ల సంఖ్య లెక్కకట్టి ఒక్కో ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.2వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. ప్రతి ఓటుకు రూ.500 ఇవ్వాలని మెళియాపుట్టిలో ఓ వైసీపీ నాయకుడికి పార్టీ అభ్యర్థి నుంచి డబ్బులు అందాయి. ఈ బాధ్యతను ఒక్కనేతకే అప్పగించడంతో మిగతా నాయకులు రచ్చచేశారు. ఆ డబ్బులు కూడా కొంతమంది ఓటర్లకు ఇచ్చి, మరికొందరికి ఇవ్వకపోవడంతో మీ కథ పోలింగ్ కేంద్రంలో తేలుస్తామని వారు హెచ్చరికలు పంపిస్తున్నారు.

నందిగాంలో..

నందిగాం: మండలంలోని పలు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం హడావుడి కనిపించింది. అధికార వైసీపీ, ప్రతి పక్ష టీడీపీ శ్రేణులు గ్రామాల్లో తిరిగారు. మరోవైపు ఓటర్లను ప్రస న్నం చేసుకునేందుకు గుర్తులతో అవగాహన కల్పిస్తూనే మరో వైపు పంపకాలు సైతం చేశారు.దీంతో వీధులు, ముఖ్య కూడళ్లలో ఆయా పార్టీల శ్రేణులతో ప్రాంగణాలు కిటకిటలాడాయి.



బస్సులో కిక్కిరిసి ఎక్కుతున్న ప్రయాణికులు

పోలింగ్‌కు బస్సులు.. ప్రయాణికుల పాట్లు

● ఎన్నికల విధులకు 250 ఆర్టీసీ బస్సుల కేటాయింపు

● స్వగ్రామాలకు చేరుకునేందుకు వలస ఓటర్లు అవస్థలు

శ్రీకాకుళం క్రైం: జిల్లాలోని శ్రీకాకుళం-1,2, టెక్కలి, పలాస-కాశీబుగ్గ డిపోల నుంచి ఎన్నికల పోలింగ్‌కు ఆర్టీసీ బస్సులు కేటాయించారు. దీంతో ఆదివారం ప్రయాణికులు, వలస ఓటర్లు అవస్థలకు గురయ్యారు. జిల్లాలో నాలుగు ఆర్టీసీ డిపోల్లో ఉన్న 330 బస్సులకు గాను 250 బస్సులను ఎన్నికల విధులకు అధికారులు కేటాయించారు. శ్రీకాకుళం-1డిపోలో 94 బస్సులకు గాను 76, డిపో-2 నుంచి 89 బస్సులకు 70, టెక్కలిలో 50 బస్సులకు గాను 35,పలాసలో 79కి 60 బస్సులు ఎన్నికలకు ఉపయోగిస్తున్నారు. అద్దె బస్సులను కూడా ఎన్నికలకు కేటాయించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పడ్డారు. ఆదివారం వలస ఓటర్లు రావడంతో బస్టాండ్లు కిక్కిరిసి పోయాయి. సకాలంలో బస్సులు రాకపోవడంతో గంటల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. అరకొరగా బస్సులు రావడంతో లోపల సీట్ల కోసం తోపులాటలు చోటుచేసుకున్నాయి. బస్సులు లేకపోవడంతో స్వగ్రామాలకు చేరుకునేందుకు నానా పాట్లు పడ్డారు. కొందరు నడిచి, మరి కొందరు ట్యాక్సీల్లో గమ్యస్థానాలకు చేరుకున్నారు.




ఎన్నికల విధులకు బయలుదేరుతున్న ఎన్‌సీసీ కేడెట్లు

ఎన్నికల విధుల్లో.. ఓపీవోలు, ఎన్‌సీసీ కేడెట్లు

కాశీబుగ్గ: జిల్లాలో సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విధులకు ఓపీవోలు, ఎన్‌సీసీ కేడెట్లను ఎన్ని కల కమిషన్ నియమించింది. కొత్తగా ఏర్పాటుచేసిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అదర్ పోలింగ్ ఆఫీసర్లగా (ఓపీవో) ఈసీ నియమించేందుకు అనుమతించింది. వీరితో పాటు ఎన్‌సీసీ కేడెట్లు ఎన్నికల విధులకు పాల్గొనేలా అవకా శం కల్పించారు. ఓపీవోలు పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు సిరా గుర్తుపెట్టడం వంటి పనులకు సహకరిస్తారు. కేడెట్లు ఓటర్లను క్యూలైన్లో ఉంచేలా చర్యలు తీసుకోవడం, వృద్ధులకు పోలింగ్ కేంద్రంలోపలికి తీసుకువెళ్లడం వంటి విధులు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం పలాస ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామగ్రి కేంద్రం వద్ద నుంచి ఓపీవోలు, ఎన్‌సీసీ కేడెట్లు వారికి కేటా యించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు బయలుదేరారు. తమకు ఎన్నికలు విధులకు నియమించడంతో చాలా సం తోషంగా ఉందాని, ఈసీ ఆదేశాల మేరకు విధులు సక్రమం గా నిర్వర్తిస్తామని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. అలాగే అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తిస్తామని ఎన్‌సీసీ కేడెట్లు చెప్పారు.





రండి.. ఓటేద్దాం!

విజ్ఞతతో ఆలోచించి.. మంచి నేతను ఎన్నుకుందాం

(నరసన్నపేట)

ఓటు.. వజ్రాయుధం
రాజ్యాంగం కల్పించిన హక్కు
వ్యవస్థల మార్పునకు పునాది
మన తలరాత మార్చే అస్త్రం
నిజాయితీ నేతలను ఎన్నుకుందాం.

ఐదేళ్లకోసారి వచ్చే ఓట్ల పండగకు రంగం సిద్ధమైంది. 'మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి. దేవుడు మీద కానీ, మహానుభావులపై కానీ ఆధారపడొద్దు' అన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మాటలు వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన రోజు వచ్చింది. ప్రజలు మెచ్చిన నేతను ఎన్నుకునే సమయం ఆసన్నమైంది.

- రండి.. అందరూ తరలిరండి. ఓటుహక్కు వినియోగించుకుందాం.

ప్రలోభాలకు లొంగకుండా.. నిజాయితీగా నిబద్ధతతో వ్యవహరించి.. విజ్ఞతతో ఆలోచించి సచ్ఛీలురైన పాలకులను ఎన్నుకుందాం. పాలనలో అనుభవం, నిబద్ధత నాయకులకు అవకాశం ఇద్దాం. సంక్షేమం, అభివృద్ధి కలగలిపి చేసే నేతలను గద్దెనెక్కిద్దాం. విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన వారిని ఇంటికి పంపిద్దాం. వ్యవస్థలను ధ్వంసం చేసిన వారికి బుద్ధి చెబుదాం. మన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల్లేకుండా చేసిన వారిని సాగనంపుదాం. ఈ సువర్ణావకాశాన్ని కచ్చితంగా సద్వినియోగం చేసుకుందాం. ఓటు అనే వజ్రాయుధంతో వ్యవస్థలో మార్పునకు నాంది పలుకుదాం. అవినీతి పరులను ఇంటికి పంపి.. మంచి నేతలను చట్ట సభలకు పంపిద్దాం. అవినీతిని నిర్మూలించి.. సుపరిపాలనకు శ్రీకారం చుడదాం.

- రండి.. ఓటరులారా.. తరలిరండి.. ఓటేద్దాం.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్
- ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల పరిశీలన

కలెక్టరేట్/నరసన్నపేట, మే 12: జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఆదివారం శ్రీకాకుళం, నరసన్నపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పనితీరు, వసతులపై ఆరా తీశారు. ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని పోలింగ్ సిబ్బందికి ఆదేశించారు. 'జిల్లాలో 2,358 కేంద్రాల్లో సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తాం. ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి. సీనియర్ సిటిజన్లు, విజువల్, లోకోమోటివ్ వైకల్యాలు గల ఓటర్లకు ఎన్‌సీసీ/ఎన్‌ఎస్‌ఎస్ సహాయకులను ఏర్పాటు చేశాం. శాంతి భద్రతల పరిరక్షణకు సీఏపీఎఫ్, ఎస్‌ఏపీ పోలీసు విభాగాలను నియమించాం. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని పోలింగ్ స్టేషన్లలో టెంట్లు, పందిరి లేదా గొడుగులు, కుర్చీలు ఫ్యాన్లు, వైద్య బృందాలను ఏర్పాటు చేశాం. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాల'ని కలెక్టర్ కోరారు. '520 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించాం. 707 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించాం. 1655 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను చిత్రీకరిస్తాం. పోలింగ్ కేంద్రాల్లో పీవోలు కీలకమైన బాధ్యత వహించాలన్నారు. సెక్టార్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల'ని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ సూచించారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు: ఎస్పీ

ఎస్పీ జీఆర్ రాధిక మాట్లాడుతూ.. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసులు విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. 'ప్రత్యేక బృందాలు, మొబైల్ టీంలు అప్రమత్తంగా ఉండాలి. పోలింగ్ వద్ద.. పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచే వరకు పటిష్ఠ నిఘా, బందోబస్తు ఉండాల'ని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్వోలు సీహెచ్ రంగయ్య, మోహనరావు, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఏఎస్పీ ప్రేమ్‌కాజల్, సీఐ ప్రసాదరావు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.





సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు పయనమైన సిబ్బంది



శ్రీకాకుళంలో ఎన్నికల సామగ్రి పంపిణీ వద్ద సిబ్బంది..



శ్రీకాకుళంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్



నరసన్నపేటలో పోలీసులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ రాధిక

పోలింగ్ కేంద్రాలకు పయనం

కలెక్టర్ ఆదేశాల మేరకు ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు చేశారు. ముందుగా రిజిస్ట్రేషన్ కౌంటర్లలో సిబ్బంది హాజరును తీసుకుని.. వారికి డ్యూటీ ఆర్డర్లను అందజేశారు. ఒక్కోచోట పదికి పైగా కౌంటర్లు, హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి.. మైక్‌ల ద్వారా నిరంతరం పలు సూచనలు చేశారు. ఆదివారం సాయంత్రం సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు పయనమయ్యారు.



నేడే ఎన్నికల సమరం

- 'సార్వత్రిక' బరిలో 86 మంది అభ్యర్థులు
- శ్రీకాకుళం లోక్‌సభకు 13 మంది పోటీ
- 8 అసెంబ్లీ స్థానాలకు 73 మంది పోరుకు సన్నద్ధం
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్
- ఓటుహక్కు వినియోగించుకోనున్న 18,92,457 మంది
- మహిళా ఓటర్ల తీర్పే కీలకం

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

సార్వత్రిక ఎన్నికల సమరానికి యంత్రాంగం సిద్ధమైంది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జిల్లాలో శ్రీకాకుళం లోక్‌సభతో పాటు.. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం 86మంది అభ్యర్థులు పోరుకు సన్నద్ధమయ్యారు. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి సంబంధించి 13 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. టీడీపీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వైసీపీ నుంచి పేరాడ తిలక్, కాంగ్రెస్ నుంచి పేడాడ పరమేశ్వరరావు పోటీ చేస్తున్నారు. మిగిలిన పది మందిలో ఐదుగురు అభ్యర్థులు ఇతర పార్టీలు, మరో ఐదుగురు ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచారు. అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 73మంది పోటీ చేస్తున్నారు. ప్రధాన పోటీ టీడీపీ -వైసీపీ మధ్యనే ఉండగా.. ఈదఫా కాంగ్రెస్ కూడా ఎన్నికల బరిలో చివరి వరకు నిలిచింది.

అసెంబ్లీ నియోజకవర్గాలను పరిశీలిస్తే..

- ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి 9 మంది బరిలో ఉన్నారు. టీడీపీ నుంచి బెందాళం అశోక్, వైసీపీ నుంచి పిరియా విజయ, కాంగ్రెస్ నుంచి మాసుపత్రి చక్రవర్తి రెడ్డి పోటీలో ఉన్నారు. ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.
- పలాస నియోజకవర్గం నుంచి 10మంది బరిలో ఉన్నారు. టీడీపీ నుంచి గౌతు శిరీష, వైసీపీ నుంచి సీదిరి అప్పలరాజు, కాంగ్రెస్ నుంచి మజ్జి త్రినాథ్‌బాబు పోటీలో ఉన్నారు. ఇతరపార్టీలతోపాటు ముగ్గురు స్వతంత్రులు బరిలో దిగారు.
- ఆమదాలవలసలో 13 మంది బరిలో ఉన్నారు. టీడీపీ నుంచి కూన రవికుమార్, వైసీపీ నుంచి తమ్మినేని సీతారాం, కాంగ్రెస్ నుంచి సనపల అన్నాజీరావు పోటీ చేస్తున్నారు. ఐదుగురు ఇండిపెండెంట్‌గా పోటీకి దిగారు.
- నరసన్నపేట నుంచి ఏడుగురు పోటీలో ఉన్నారు. టీడీపీ నుంచి బగ్గు రమణమూర్తి, వైసీపీ నుంచి ధర్మాన కృష్ణదాస్, కాంగ్రెస్ నుంచి మంత్రి నరసింహమూర్తి పోటీలో ఉన్నారు. ఇద్దరు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు.
- శ్రీకాకుళం నుంచి ఏడుగురు పోటీలో ఉన్నారు. టీడీపీ నుంచి గొండు శంకర్, వైసీపీ నుంచి ధర్మాన ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ నుంచి అంబటి కృష్ణారావు బరిలో ఉన్నారు. ఇతర పార్టీల నుంచి మరో నలుగురు పోటీ చేస్తున్నారు.
- పాతపట్నం నుంచి టీడీపీ తరఫున మామిడి గోవిందరావు, వైసీపీ నుంచి రెడ్డి శాంతి, కాంగ్రెస్ నుంచి కొప్పురోతు వెంకట్రావు పోటీచేస్తున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నలుగురు ఉన్నారు.
- ఎచ్చెర్ల నుంచి పది మంది ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్డీఏ కూటమి తరఫున బీజేపీ నుంచి నడుకుదిటి ఈశ్వరరావు, వైసీపీ నుంచి గొర్లె కిరణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి కరిమజ్జి మల్లేశ్వరరావు పోటీ చేస్తున్నారు. ఇండిపెండెంట్‌గా నలుగురు పోటీచేస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులను పోలిన పేర్లతో మరో ఇద్దరు స్వతంత్రంగా నిలిచారు.
- టెక్కలి నుంచి ఏడుగురు బరిలో నిలిచారు. టీడీపీ నుంచి కింజరాపు అచ్చెన్నాయుడు, వైసీపీ నుంచి దువ్వాడ శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి కిల్లి కృపారాణి పోటీలో ఉన్నారు. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఓటుకు నోటు పంచుతూ..

శ్రీకాకుళం క్రైం/ ఇచ్ఛాపురం, మే 12: ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా గట్టెక్కేందుకు వైసీపీ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఓటుకు రూ. వెయ్యి నుంచి గరిష్ఠంగా రూ.1500వరకు పంచుతున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఒక నేత ఏకంగా గ్రామాలను యూనిట్‌గా తీసుకొని గుంపుగా ఓట్లు కొనుగోలుకు రంగం సిద్ధం చేశారు. రాత్రి వేళల్లో గ్రామాల్లో యథేచ్ఛగా మద్యం పంపిణీ చేశారు. అలాగే శ్రీకాకుళంలోని బోడెమ్మకోవెల సమీపాన గోల్కొండరేవు వీధిలో వైసీపీకి చెందిన ఇద్దరు ఓటర్లకు డబ్బులు పంచేందుకు ప్రయత్నిస్తూ.. సి-విజిల్ బృందానికి పట్టుబడ్డారు. ఓటర్లకు రూ.500 చొప్పున ఇటీవల రాజీనామా చేసిన వలంటీర్ల ద్వారా డబ్బుల పంపిణీ చేపట్టారు. ఈ క్రమంలో గోల్కొండరేవులో ఇద్దరు వలంటీర్లు ఓటర్లకు డబ్బులు అందజేస్తుండగా.. అక్కడే మాటువేసిన సి-విజిల్ బృందం అధికారులు వారిని పట్టుకున్నారు. ఆ ఇద్దరి నుంచి రూ.2,500 నగదు స్వాధీనం చేసుకుని.. వారిని వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

భారీగా ఒడిశా మద్యం పట్టివేత

కొత్తూరు/ టెక్కలి/ పాతపట్నం, మే 12: ఎన్నికల వేళ.. ఒడిశా మద్యం భారీగా పట్టుబడుతోంది. కొత్తూరు మండలం కుంటిభద్రలో ఆదివారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసులు తనిఖీ చేయగా.. ఓ డంప్ వద్ద 40 కేసుల్లో 1,919 క్వార్టర్ సీసాలు పట్టుబడ్డాయి. వీటి విలువ రూ.3.40లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అలాగే టెక్కలి మండలం భగవాన్‌పురంలో కొర్ను రవికుమార్ వద్ద ఒడిశాకు చెందిన 90ఎంఎల్ మద్యం సీసాలు 96 పట్టుకున్నట్లు సెబ్ సీఐ జీఎస్ రాజశేఖర్‌నాయుడు తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే పాతపట్నం మండలం కాగువాడలో 40మద్యం బాటిళ్లు తరలిస్తూ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు ఇద్దరు పట్టుబడ్డారని ఎస్ఐ మహ్మద్ యాశిన్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆరా బేగం, సీఐ జయరామిరెడ్డి, ఎస్ఐ శ్రావణి, కానిస్టేబుల్స్ సంతోష్, శ్రీను, సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.





ఆర్టీసీ బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

18,92,457 మంది ఓటర్లు

జిల్లాలో మొత్తం 18,92,457 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 130 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉండగా.. మహిళలు 9,45,945 మంది, పురుషులు 9,29,859 మంది, సర్వీస్ ఓటర్లు 16,448 మంది ఉన్నారు. వీరంతా సోమవారం ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అధికంగా ఉన్న మహిళా ఓటర్ల తీర్పే అభ్యర్థుల విజయావకాశాల్లో కీలకం కానుంది. 2358 పోలింగ్ స్టేషన్లు ఉండగా.. ఇందులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 520 ఉన్నట్లు ఎన్నికల అధికారులు గుర్తించారు. సాధారణ పోలింగ్ కేంద్రాలు 1838 ఉన్నట్లు నిర్ధారించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 268 మంది సెక్టార్ అధికారులు, 707 మంది మైక్రో అబ్జర్వర్లు నిరంతరాయంగా పోలింగ్ పరిస్థితిని పర్యవేక్షిస్తారు. అలాగే 1655 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తారు.



శ్రీకాకుళంలో ప్రత్యేక బలగాల బందోబస్తు



శ్రీకాకుళం కాంప్లెక్స్‌లో బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ



బస్సులు లేక ఇక్కట్లు

ఓట్ల పండగను పురస్కరించుకుని.. స్వగ్రామాలకు చేరుకుంటున్న వలస ఓటర్లకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. జిల్లావ్యాప్తంగా 330 ఆర్టీసీ బస్సులు ఉండగా.. 250 బస్సులను ఎన్నికల విధులకు కేటాయించారు. దీంతో ఆదివారం శ్రీకాకుళం, టెక్కలి, పలాస డిపోల పరిధిలోని కాంప్లెక్స్‌ల్లో బస్సులు లేక ప్రయాణికులు గంటలపాటు నిరీక్షించి.. ఇబ్బందులు పడ్డారు. చివరకు చాలామంది ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి.. గమ్యస్థానాలకు చేరుకున్నారు.

- శ్రీకాకుళం అర్బన్

పలాసలో కుప్పకూలిన టెంట్లు

- గాలీవాన బీభత్సంతో ఇబ్బందులు
- ఎన్నికల సామగ్రి పంపిణీకి అవరోధాలు
- సాయంత్రం 6 గంటలైనా కేంద్రాలకు చేరని బస్సులు
- అసంతృప్తి వ్యక్తం చేసిన ఉద్యోగులు

పలాస, మే 12: పలాసలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద అలజడి రేగింది. ఆదివారం వేకువజామున భారీ వర్షంతోపాటు ఈదురు గాలులు వీయడంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్లు మొత్తం కుప్పకూలిపోయాయి. కుర్చీలు చెల్లాచెదురయ్యాయి. దీంతో ఎన్నికల సామగ్రి పంపిణీకి తీవ్ర అవరోధం ఏర్పడింది. ఎన్నికల అధికారి, ఆర్డీవో భరత్‌నాయక్ ఈ వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయంగా మైదానం పక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని వరండాలో సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే పక్కపక్కనే పంపిణీ కేంద్రాలు పెట్టడంతో గందరగోళం ఏర్పడింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల లోపు ఎన్నికల సామగ్రి పంపిణీ చేయాలి. కాగా.. గాలీవాన బీభత్సం నేపథ్యంలో అవరోధం ఏర్పడడం.. అధికారుల మధ్య సమన్వయలోపంతో సాయంత్రం 6 గంటలైనా పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో సామగ్రి తరలించలేకపోయారు. గంటలపాటు నిరీక్షించలేక.. సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా అయితే గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు ఎన్ని గంటలకు చేరుకుంటామని.. అర్ధరాత్రి వరకూ సామగ్రి సర్దుకోవాలా? అని అసహనం చెందారు.



ఈదురుగాలులకు కుప్పకూలిన టెంట్లు



పాఠశాల వరండాలో విధులు నిర్వర్తిస్తున్న ఎన్నికల సిబ్బంది



ఓటు పండుగకు వేళాయె..

● ఎన్నికలకు సర్వం సిద్ధం ● గ్రామాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది, సామగ్రి ● శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు రెడీ



టెక్కలిలో...

టెక్కలి, మే 12: సార్వత్రిక ఎన్నికలు సోమవారం జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పక్కాగా చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది, ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, ఇతర సామగ్రి కేటాయించారు. ఆర్వో, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ స్ట్రాంగ్ రూంలను తెరిచి పరిశీలించారు. కేటాయించిన గ్రామాలకు పీవోలు, ఏపీవోలు ఈవీఎంలోని బ్యాటరీ శాతాన్ని పరిశీలించుకొని సామాగ్రిని తరలించారు. ఈ ఏర్పాట్లను అబ్జర్వర్ సందీప్ కుమార్ ఆర్వోతో కలిసి పరిశీలించారు. టెక్కలి నియోజకవర్గ పరిధిలో 315 పోలింగ్ కేంద్రాలకు 280 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. 315 మంది పీవోలు, 315 మంది ఏపీవోలు, 1,260 మంది సిబ్బందితో పాటు వెయ్యి ఓట్లు అదనంగా ఉన్న పోలింగ్ బూత్‌లకు అదనపు సిబ్బందిని కేటాయించారు. ఈ ఏర్పాట్లు ప్రక్రియను ఏఎస్పీ ప్రేమ కాజోల్ పరిశీలించి సూచనలు చేశారు. దివ్యాంగులు, గర్భిణులకు ఎన్నికల విధులు కేటాయించడంతో తమను తప్పించాలని ఆర్వోను కోరారు. అనారోగ్యానికి గురైన మెండ చిలకమ్మ ఓపీవో విధులకు గాను నందిగాం మండలం కోటిపల్లికి వేయడంతో ఆమె తన అనారోగ్యం గురించి ఆర్వోకు వివరించారు. టెక్కలి నియోజకవర్గ పరిధి 315 పోలింగ్ కేంద్రాలకు 35కు పైగా బస్సులు, టాటా ఏస్ వాహనాల్లో సామగ్రిని సిబ్బంది తరలించారు.



టెక్కలిలో తమకు కేటాయించిన ప్రాంతాలను సరిచూసుకుంటున్న ఎన్నికల సిబ్బంది



టెక్కలిలో ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్‌రూమ్‌ను తెరుస్తున్న ఆర్వో నూరుల్ కమర్



నందిగాం: జడ్యాడ పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది



టెక్కలిలో ఎన్నికలకు సిద్ధమైన బస్సులు, ఇతర వాహనాలు



సోంపేట: పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలు

ఇచ్ఛాపురంలో...

సోంపేట/ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది, ఈవీఎంలు, సామగ్రి కేటాయింపు ప్రక్రియ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం చేపట్టారు. నియోజకవర్గంలో సుమారు 4000 మంది సిబ్బంది చేరుకున్న అనంతరం వారికి కేటాయించిన బస్సులు, ఇతర వాహనాల్లో ఆయా గ్రామాలకు తరలివెళ్లారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరగనుంది. అన్ని పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఓటర్లకు ఎండదెబ్బ తగలకుండా షామియానాలు ఏర్పాటు చేశారు. వృద్ధులకోసం ట్రై సైకిళ్లను అందుబాటులో ఉంచారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 1,30,751 మంది పురుషులు, 13,74,345 మంది మహిళలు, 17 మంది థర్డ్ జెండర్లు ఓటు హక్కును వినియోగించు కోనున్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ ఆవరణలో ఏర్పాటు చేసిన టెంట్లు

పలాసలో..

పలాస/కాశీబుగ్గ: నియోజకవర్గంలో 284 పోలింగ్ కేంద్రాలుండగా, 37 చొప్పున సెక్టారు, రూట్ అధికారులను నియమించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సిబ్బందికి ఎన్నికల సామగ్రిని ఆదివారం కేటాయించారు. 1,704 మంది ఎన్నికల సిబ్బంది, 284 మంది పీవోలు, 284 మంది ఏపీవోలు, 1136 మంది అదనపు సిబ్బందిని నియమించినట్లు ఎన్నికల అధికారి, ఆర్డీవో భరత్ నాయక్ ప్రకటించారు. పలాస నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 2,19,348 మంది ఓటర్లు ఉండగా వీరిలో స్త్రీలు 1,12,049, పురుషులు 1,07,278, ట్రాన్స్‌జెండర్లు 21 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.



పోలీసుల సమక్షంలో బస్సుల్లోకి ఈవీఎంలను ఎక్కిస్తున్న సిబ్బంది



సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్వో భరత్‌నాయక్

ఎచ్చెర్లలో..

రణస్థలం: సార్వత్రిక ఎన్నికలకు ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలో 309 పోలింక్ కేంద్రాలుండగా 1,854 మంది సిబ్బందిని నియమించారు. సోమవారం జరగబోయే పోలింగ్‌లో 2,44,760 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు

కాశీబుగ్గ/పలాస: ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ నాగేశ్వరరెడ్డి సూచించారు. పోలింగ్‌కు కేటాయించిన వివిధ విభాగాల సిబ్బందికి సూచనలు చేశారు. మీకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లతో మాట్లాడ వద్దని, ఫోన్లు లోపలకి అనుమతించవద్దని, ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్లు ఉంటాయని, లోపలకు ఓటర్లను తప్ప ఇతరులను అనుమతించకూడదన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా స్పెషల్ ఫోర్స్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ఎన్నికలకు పలాస నియోజక వర్గంలో పలాస మున్సిపాలిటీ, పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాల్లో 284 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు డీఎస్పీ, ముగ్గురు సీఐలు, 8 మంది ఎస్‌ఐలు, 91 మంది ఏఎస్‌ఐలు, 203 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 213 మంది మాజీ సైనికులు, ఎస్‌సీసీ క్యాడెట్స్, 10 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.



కాశీబుగ్గలో పోలీస్ సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ నాగేశ్వరరెడ్డి

ఆమదాలవలసలో..

ఆమదాలవలస: నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మునిసిపాలిటీ పరిధిలో ఉన్న 259 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పీవోలు, ఏపీవోలు, సిబ్బందికి ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని కేటాయించే ప్రక్రియ ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో చేపట్టారు. ఈ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి, జేసీ నవీన్ పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నలుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, 11 మంది ఎస్‌ఐ ఆధ్వర్యంలో 205 మంది పోలీస్ సిబ్బందిని, కేంద్ర బలగాలను కేటాయించారు. వీరితో పాటు మాజీ సైనికులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, సేవలందిస్తారు. వీరందరికీ డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలు చేశారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలకు వెళ్లే కేంద్ర బలగాలు ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని ఆర్వో నవీన్ సూచించారు. ప్రశాంత ఎన్నికలకు పోటీ చేసే ప్రధాన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సహకరించాలని కోరారు.



ఎన్నికల సామగ్రి కేటాయింపు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ నవీన్



సరుబుజ్జిలి: కొత్తకోట పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది



పాతపట్నం: ఎన్నికల విధులను తెలుసుకుంటున్న సిబ్బంది



జలుమూరు: చల్లవానిపేటలో పోలింగ్ బూత్



హిరమండలం: పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

పాతపట్నంలో..

పాతపట్నం: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు. ఆదివారం పాతపట్నంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, ఎల్ఎన్ పేట మండలాలకు సంబంధించి 323 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్వో ఎం.అప్పారావు తెలిపారు. 33 రూట్ అధికారులు, పీవోలు, ఏపీవోలను తరలించేందుకు 53 బస్సులు, 14 మినీ బస్సులు, 2 బొలారో, 7 ఇతర వాహనాలను ఏర్పాటు చేశారు. శాంతియుత వాతావరణలో పోలింగ్ నిర్వహణకు పోలీసు బలగాలను గ్రామాలకు తరలించారని ఆయన పేర్కొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి
ఏబీఎన్- ఆంధ్రజ్యోతిలో మరిన్ని క్రైం వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి
మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్ స్టోర్ నుంచి క్యూఆర్ కోడ్ స్కానర్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే, మీ ఫోన్ కెమెరా ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు.

చెరువులో మునిగి ఇద్దరు మృతి

ఇచ్ఛాపురం, మే 12: ఇచ్ఛాపురం మండలం బిర్లంగి గ్రామ శివారులోని చెరువులో ప్రమాదవశాత్తు మునిగి అదే గ్రామానికి చెందిన ఇద్దరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. ఆదివారం ఉదయం సబితా రౌళో (48) స్నానం నిమిత్తం చెరువుకు వెళ్లింది. స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు ఓ గుంతలో చిక్కుకుంది. అది గమనించిన మరో వైపు స్నానం చేస్తున్న దూపాన బైరి (75) వెంటనే ఆమెను కాపాడేందుకు వెళ్లి ఆయన కూడా మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న స్థానికులు అక్కడికి చేరుకుని ఇరువురిని బయటకు తీశారు. హుటాహుటిన ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలు సబిత రౌళోకు భర్త రఘు నాథ్‌రౌళోతోపాటు ఇద్దరు కుమారులున్నారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





మృతి చెందిన సబిత, బైరి

మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మృతి

పొందూరు: పొందూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, ప్రముఖ ఖాదీ వస్త్ర వ్యాపారి కాకర్ల పైడిలింగం ఆదివారం ఉదయం మృతిచెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన ఇంటిలో తుదిశ్వాస విడిచారు. ఈయన కోడలు కాకర్ల చల్లమాంబ పొందూరు వైస్ ఎంపీపీగా వ్యవహరిస్తున్నారు. మూడు నెలల కిందటే పైడిలింగం సతీమణి మృతిచెందింది.



పైడిలింగం (ఫైల్)

కూటమి విజయం కోసం ప్రత్యేక పూజలు

పొందూరు: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం సాధించాలని కోరుతూ జనసేన మండల నాయకులు ఆదివారం పొందూరు పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల జనసేన అధ్యక్షుడు ఎలకల రమణ ఆధ్వర్యంలో 101 కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు.

ఆదిత్యుని ఆదాయం రూ.7.22 లక్షలు

అరసవల్లి: సూర్యనారాయణ స్వామికి ఆదివారం ఒక్కరోజు రూ.7,22,586 ఆదాయం లభించింది. ఇందులో టిక్కెట్ల ద్వారా రూ.3,74,300, విరాళాల ద్వారా రూ.67,036, ప్రసాదాల ద్వారా రూ.2,81, 250 వచ్చినట్లు ఈవో ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో శాశ్వత అన్నదాన పథకానికి నరసన్నపేటకు చెందిన ఆరంగి సరస్వతమ్మ రూ.లక్ష చెక్కును జూనియర్ అసిస్టెంట్ బీఎస్ చక్రవర్తికి అందజేశారు. ఆదివారం భర్త కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ఈ మొత్తాన్ని అందించారు. అనంతరం స్వామిని దర్శించుకున్నారు. ఆమెకు అర్చకులు ఆశీర్వదించి జ్ఞాపికను అందించారు.

గ్రామాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

సరుబుజ్జిలి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కేటాయించిన గ్రామాలకు సిబ్బంది ఆదివారం చేరుకున్నారు. మండలంలోని 45 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా షామియానాలు, తాగునీటి ఏర్పాట్లు చేశారు. మండలంలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కేంద్ర బలగాలను కేటాయించారు. 21 గ్రామ పంచాయతీలకు చెందిన 28,097 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు.

నందిగాం: మండలంలో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం మండలంలోని 88 పోలింగ్ కేంద్రాల్లో 50,292 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. దీనికి గాను పోలింగ్ సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకున్నారు. మండల కోడ్ ఆఫ్ కాండక్ట్ అధికారి జి.శివప్రసాద్, సెక్టార్ అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

జలుమూరు: ఎన్నికల పోలింగు సోమవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేసినట్లు తహసీల్దారు సీహెచ్.నాగమ్మ తెలిపారు. మండలంలో 50,990 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు 73 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సజావుగా సాగేందుకు 9 రూట్లుగా విభజించి 365 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ఈవీఎంలు సిద్ధం చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించినట్లు ఆమె తెలిపారు.

హిరమండలం: మండలంలో ఎన్నికల పోలింగ్‌కు 45 కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం సాయంత్రం పాతపట్నంలో అందజేసిన పోలింగ్ సామగ్రితో సహా ఎన్నికల సిబ్బంది ప్రత్యేక బస్సుల్లో పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. 32,668 మంది ఓటర్లు ఉన్నారు. 60 పోలీస్ సిబ్బంది, ఇద్దరు ఎస్‌ఐలు, 10 మంది స్పెషల్ ఫోర్స్ సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీటి సదుపాయం కల్పించారు.



ఎన్నికల సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్‌ఐ

పనిచేయని బీఎస్‌ఎన్‌ఎల్ సెల్ టవర్



జలుమూరు: తిలారు ఆర్.ఎస్ సమీపంలోని బీఎస్‌ఎన్‌ఎల్ సెల్ టవర్ గత 15 రోజులుగా పనిచేయకపోవడంతో పరిసర ప్రాంతాల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి సెలవులకు పిల్లలు ఇంటికి వచ్చి ఆన్‌లైన్ క్లాసులు, ఆన్‌లైన్ వర్కులు చేసేందుకు ఇక్కట్లకు గురవుతున్నారు. టవర్ బాగుచేయించాలని పలు మార్లు సిబ్బందికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అత్యవసర పనుల్లో కూడా సిగ్నల్ లేక సెల్‌లు కూడా పనిచేయకపోవడంతో ఏ రోజు సమాచారం ఆరోజు తెలుసుకోలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి టవర్ బాగు చేయించి వినియోగదారులకు న్యాయం చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

రోగుల పట్ల ప్రేమతో పనిచేయాలి

శ్రీకాకుళం రూరల్: రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి లలిత మాట్లాడుతూ రోగులపై ప్రేమ, నిబద్ధతతో పనిచేయాలన్నారు. కళాశాల అడిషనల్ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ శ్రీనువాసులు రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కనుగుల సుధీర్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శివ అన్వేష్, బొల్లినేని మెడిసిన్ సెంటర్ హెడ్ నాగేశ్వరరావు నర్సింగ్ వృత్తి ఎంత విలువైనదో వివరించారు. కార్యక్రమంలో జోత్స్న రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మా అక్షరం - మీ ఆయుధం
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబర్లకు సంప్రదించగలరు.
ACM : 9985411514, శ్రీకాకుళం : 9985411535
రాజాం : 9494691912, పలాస : 9985411532

ఘనంగా శంకరాచార్యుల జయంతి



ఆదిశంకరుల చిత్రపటానికి హారతి ఇస్తున్న శంకరశర్మ



శంకరాచార్యులు జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతిని నిర్వహించారు. అనివెట్టి మండపంలో శంకరాచార్యుల చిత్రపటానికి ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. శంకరుల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఈవో ఎస్.చంద్రశేఖర్, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, బీఎస్ చక్రవర్తి, అర్చకులు నేతేటి హరిబాబు, దర్భముళ్ల శ్రీనివాసశర్మ, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉపనిషన్మందిరంలో..

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న ఉపనిషన్మందిరంలో జగద్గురువు శంకరాచార్యుల జయంతిని ఆదివారం నిర్వహించారు. మందిరం అధ్యక్షుడు గుమ్మా నగేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శంకరుల చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యక్షుడు పి.పతంజలి శాస్త్రి, కార్యదర్శి కామేశ్వరరావు, డా.ఎం.మోహనరావు, సనపల నారాయణ మూర్తి, డీజీ పట్నాయక్, ఎన్.నర్సింహమూర్తి, పి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని ఉమారుద్రకోటేశ్వర స్వామి దేవాలయంలో జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతి సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామ మూర్తి శర్మ, చంద్ర శేఖర శర్మ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈవో సుకన్య, సిబ్బంది, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

కొత్త జంట కోరుకునే పెళ్ళి కానుక
వివాహ మహోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి లో
వివాహ ప్రకటన ఇవ్వటం ద్వారా మీ ప్రతిష్ఠను పెంచుకోండి.
నవీన రీతిలో ఆహ్వానించి బంధుమిత్రులను అలరించండి
▶ శుభాకాంక్షలు
▶ ధన్యవాదాలు
▶ వివాహ ఆహ్వానాలు
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనలకు సంప్రదించండి
99854 11066